క్లుప్తంగా

తాండవ చైర్మన్, వైస్ చైర్మన్లకు సత్కారం



చైర్మన్ వైస్ చైర్మన్లలను అభినందిస్తున్న దృశ్యం

నాతవరం : తాండవ ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌గా కరక సత్యనారాయణ, వైస్ చైర్మన్‌గా ఎం.జోగుబాబును శనివారం మాజీ ఎంపీపీ నేతల విజయకుమార్, తాండవ ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ పారుపల్లి కొండబాబు, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు అపిరెడ్డి మాణిక్యం ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వీరితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నీటి సంఘాల అధ్యక్షులు, ప్రాజెక్టు జేఈలు ఇతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

ముత్యమాంబకు ప్రత్యేక పూజలు

మాడుగుల రూరల్ : కె.జె.పురం గ్రామంలో ముత్యమాంబ అమ్మవారి మాలాధారణ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 18 వ తేదీన ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆదారి బాబ్జి ఆధ్వర్యంలో అమ్మవారి మాలాధారణ చేశారు. 28వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం సాయంత్రం పూజలు, అభిషేకాలు, నిర్వహిస్తారు. సాయంత్రం 7 గంటలు నుంచి ఆలయంలో భజన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. 28న దీక్ష పూర్తవుతుందని ఆలయ కమిటీ చైర్మన్ బాబ్జి తెలిపారు.

పారదర్శకమైన సేవలే లక్ష్యం

చోడవరం రూరల్ : రైతులకు ప్రభుత్వ సేవలు అందించడంలో పారదర్శకత, సామర్థ్యం పెంపుచేయడమే అగ్రి స్టాక్ లక్ష్యమని అనకాపల్లి జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) సిబ్బంది, మండల వ్యవసాయ అధికారులు ఇ.పావని, సోమశేఖరరావు, భాస్కరరావు, కాంతమ్మ, కృష్ణవేణి అన్నారు. శనివారం స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

ఎల్‌బీ పురం సర్పంచ్ మృతికి సంతాపం



శ్రీను (ఫైల్)

బుచ్చెయ్యపేట : ఎల్‌బీ పురం గ్రామ సర్పంచ్ తమరాన శ్రీను (48) అనారోగ్యంతో మృతి చెందారు. కొంత కాలంగా ఇంటి వద్దే ఉండి చికిత్స పొందుతున్న శ్రీను శనివారం సాయంత్రం మృతి చెందారు. వైఎస్సార్‌సీపీ మద్దతుతో ఆయన సర్పంచ్‌గా గెలుపొందారు. శ్రీను మృతి పట్ల పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు సంతాపం తెలిపారు. ఇతని తండ్రి ఆదినారాయణ గ్రామ మునసబుగా పనిచేసి మృతి చెందారు. అవివాహితుడైన శ్రీనుకు తల్లితో పాటు తమ్ముడు, చెల్లి ఉన్నారు. ఇతని మృతదేహానికి ఆదివారం ఎల్‌బీ పురంలో అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

ధ్యానంతో ఒత్తిడి దూరం

మాకవరపాలెం : ధ్యానంతో ఒత్తిడి జయించవచ్చని మెడిటేషన్ ట్రైనర్ మంగయ్య అన్నారు. అంతర్జాతీయ మెడిటేషన్ దినోత్సవం సందర్భంగా అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం విద్యార్థులకు మెడిటేషన్‌పై శిక్షణ ఇచ్చారు. దైనందిన జీవితంలో అనేక కారణాలతో ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ధ్యానం, యోగాసనాల ద్వారా ఒత్తిడిని జయించవచ్చన్నారు. ప్రిన్సిపాల్ మోహన్‌రావు, అధ్యాపకులు పాల్గొన్నారు. తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాలలోనూ ఉపాధ్యాయులు, విద్యార్థులు ధ్యానం చేశారు.

అర్జీల పరిష్కారానికి కృషి

నాతవరం : మండల ప్రత్యే కాధికారి ఆర్.నాగశిరీష మండల కేంద్రంలో శనివారం అధికారులతో సమావేశమయ్యారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుదారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అనంతరం మర్రిపాలెం పంచాయతీ సందర్శించారు. పారిశుధ్య చర్యలు పర్యవేక్షించారు. సచివాలయ సిబ్బందికి సూచనలు చేశారు.

వినియోగదారుల హక్కులపై సదస్సు

చోడవరం రూరల్ : వస్తువులు, సేవల రంగంలో వినియోగదారుల హక్కుల రక్షణ కోసం దేశంలో 1986 నుంచి వినియోగదారుల హక్కుల చట్టం అమల్లోకి వచ్చిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.కిరణ్‌కుమార్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన వినియోగదారుల దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులు ఈ చట్టం పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు.



మాడుగుల : ఆర్‌సీఎం వృద్ధాశ్రమంలో పండ్లు, రొట్టెలు అందజేస్తున్న మాజీ డిప్యూటీ సీఎం బూడి తదితరులు



చోడవరంలో కేక్ కట్ చేస్తున్న మాజీ విప్ ధర్మశ్రీ



దేవరాపల్లిలో మాజీ జీఎం జగన్ జన్మదిన కేక్‌ను కట్ చేస్తున్న ఎంపీపీ బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ సత్యం, బూరె బాబూరావు



చౌడువాడలో జగన్ జన్మదిన కేక్‌ను కట్ చేస్తున్న మాడుగుల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ అనురాధ, ఎంపీపీ జగన్‌మోహన్

జన హృదయ నేతకు సేవా వందనం

జన హృదయ నేత, సంక్షేమ ప్రదాత మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు వాడవాడలా సంబరంగా జరిగాయి. పార్టీ నాయకులతో పాటు అభిమానులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. రక్తదానం చేశారు. నిరుపేదలకు సేవలు అందించారు.

వాడవాడలా మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు

నిరుపేదలకు విరివిగా సేవా కార్యక్రమాలు

రక్తదానం చేసిన నాయకులు, అభిమానులు



రావికమతంలో పేదలకు దుస్తులు పంపిణీ



చీడికాడలో కేక్ కట్ చేస్తున్న పార్టీ శ్రేణులు



చీడికాడ ఆసుపత్రిలో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న పార్టీ నాయకులు, అభిమానులు



మాడుగుల : మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకు కేక్ తినిపిస్తున్న ఎంపీపీ రాజారామ్



పార్టీ కార్యాలయంలో జగనన్న జన్మదిన సంబరాల్లో మాజీ ఎమ్మెల్యే గణేష్, పార్టీ శ్రేణులు

మాడుగుల : పార్టీలకు అతీతంగా నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందజేసిన సంక్షేమ సారథి, మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని, మాజీ డిప్యూటీ సీఎం, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు బూడి ముత్యాలనాయుడు అన్నారు. శనివారం మాడుగుల మండలం ఘాట్‌రోడ్ జంక్షన్‌లో నిర్వహించిన మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పార్టీలుకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ఇంటి వద్దకే సంక్షేమ పాలన అందజేసిన ఏకైక నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని గుర్తు చేసారు. రాష్ట్రంలో ఆయన అందజేసిన సంక్షేమ పథకాలే తిరిగి వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తీసుకువస్తాయని అభిప్రాయ పడ్డారు. ప్రతి వైఎస్సార్‌సీపీ కార్యకర్త ప్రజల పక్షాన నిలబడి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలుకు అనుగుణంగా పని చేయాలన్నారు. అంతకు ముందు మాడుగుల ఆర్‌సీఎం వృద్ధాశ్రమంలో వృద్ధులకు, స్థానిక ప్రభుత్వ , ప్రయివేట్ ఆస్పత్రుల్లో రోగులుకు పాలు, రొట్టెలు, పండ్లు అందజేశారు. ఘాట్‌రోడ్ జంక్షన్‌లో వెలసిన మోదకొండమ్మ పాదాల వద్ద జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో తరలి వచ్చిన అశేష పార్టీ శ్రేణుల నడుమ భారీ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, మాజీ ఎంపీపీ రామధర్మజ, వైస్ ఎంపీపీ కొత్తపల్లి శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ శేనాపతి కొండలరావు, జెడ్పీటీసీ కిముడు రమణమ్మ, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్‌లు ఎడ్ల కళావతి, కృష్ణమూర్తి, గురువునాయుడు, శొలం రమేష్, ఎంపీటీసీలు పొలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, తలారి అప్పారావు, కోఆప్షన్ మెంబరు షేక్ ఉస్నీషా, వార్డు మెంబర్ జ్యోతి, వైఎస్సార్‌సీపీ నాయకులు కాళ్లరాము, చెల్లం నాయుడు, పడాల అప్పలనాయుడు, కె.దేముళ్లు, సంజీవరావు, కళ్యాణరాజు, కోట్యాడ భాస్కర్, కుక్కర శ్రీధర్, బసవా రామపరమేష్, రమణ, రాము నాయుడు, ఆర్లి నాయుడు, అశోక్, సత్తిబాబు పాల్గొన్నారు.

ఏటా రక్తదాన శిబిరాలు

నర్సీపట్నం : మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ కార్యాలయంలో శనివారం అట్టహాసంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కేక్ కట్ చేసి సంబరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో 110 మంది రక్తదానం చేశారు. ఇటీవల మేజర్ సర్జరీ చేయించుకుని కోలుకుంటున్న మాజీ ఎమ్మెల్యే గణేష్ జగనన్న మీద ఉన్న అభిమానంతో శిబిరంలో మొదటిగా మాజీ ఎమ్మెల్యే గణేష్, తనయుడు విజయ్ అవినాష్ రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం పార్టీ నాయకులు అభిమానులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013 నుంచి జగనన్న జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదానం శిబిరం నిర్వహించడం అనవాయితీగా వస్తుందన్నారు. 14 ఏళ్లుగా మొదట తాను రక్తదానం చేస్తున్నానన్నారు. తన పిలుపు మేరకు వందల మంది నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, అభిమానులు పెద్ద ఎత్తున శిబిరానికి తరలివచ్చి రక్తదానం చేస్తున్నారని అన్నారు. అపదలో ఉన్న వారికి రక్తం దొరకని పరిస్థితి ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని మాజీ సీఎం, పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి పేరు మీద రక్తదానం చేస్తున్నామన్నారు. మునుముందు సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామన్నారు. శిబిరాన్ని విజయవంతం చేసిన నాయకులు, అభిమానులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, రుత్తల యర్రాపాత్రుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్‌చైర్మన్ తమరాన అప్పలనాయుడు, ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, పార్టీ నాయకులు డాక్టర్ లక్ష్మీకాంత్, మాజీ ఎమ్మెల్యే గణేష్ సతీమణి కళావతి, కౌన్సిలర్లు, నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు ఆదర్శం జగనన్న : ధర్మశ్రీ

చోడవరం : మండలంలో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు వాడవాడలా శనివారం ఘనంగా జరిపారు. చోడవరం స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయం, గోవాడ శివాలయం, శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో జగన్‌మోహన్‌రెడ్డి పేరున మాజీ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయించారు. చోడవరం కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. గాంధీ గ్రామంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. చోడవరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమ పథకాలు వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో జగన్‌మోహన్‌రెడ్డి అందించారన్నారు. జనం కష్టాలు తెలిసిన నాయకుడిగా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలబడ్డ ఆయన ఆశయం భావితరాలకు ఒక ఆదర్శమని ధర్మశ్రీ అన్నారు. గోవాడ గ్రామంలో రాష్ట్ర కార్యదర్శి ఏడువాక సత్యారావు ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. గాంధీ గ్రామంలో ఎంపీపీ కాసు, సర్పంచ్ గాడి అప్పారావు ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీచేశారు. ముద్దుర్తి, బెన్నవోలు,అంబేరుపురం, నర్సాపురం, గంధవరం, తిమ్మన్నపాలెం, ఖండిపల్లి, లక్ష్మీపురం, వెంకన్నపాలెం, నర్సయ్యపేట దామునాపల్లి, మైచర్లపాలెం, లక్కవరం తోపాటు అన్ని గ్రామాల్లోనూ జగన్ పుట్టిన రోజు వేడుకలు జరిపారు. కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు, ఎంపీపీ గాడి కాసు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి సత్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒరుగంటి నెహ్రూ, ఆస్పత్రి అభివృద్ధి మాజీ కమిటీ చైర్మన్ జ్యోతుల రమేష్, యువజన విభాగం ఉపాధ్యక్షుడు శరగడం చిమ్మినాయుడు,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు మొల్లి సోమునాయుడు, వైస్ ఎంపీపీలు బైన ఈశ్వరరావు, బుద్ద గంగరాజు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నాగులాపల్లి రాంబాబు, మూడెడ్ల శంకరరావు పాల్గొన్నారు.

రావికమతంలో...

జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు రావికమతం , కొత్తకోట గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కేక్‌లు కట్‌చేసి, స్వీట్లు పంచి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మినాయుడు, మండల మాజీ అధ్యక్షుడు కంచిపాటి జగ్గారావు, మండల పరిషత్ అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.

చీడికాడ : చీడికాడలో మండల వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఎంపీపీ కురచా జయమ్మ, సీడీసీ చైర్మన్ సుంకర శ్రీనివాసరావు చేతుల మీదుగా జగన్ జన్మదిన కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. చీడికాడ పీహెచ్‌సీలో వికలాంగులు, వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో యువజన విభాగం అధ్యక్షుడు గొల్లవిల్లి స్వామినాయుడు, నేతలు ఈర్లె చైతన్య, రమణబాబు, చుక్కా అప్పలనాయుడు, జె.ఈశ్వరరావు, పరువాడ మహేష్, అప్పారావు, ధర్మిశెట్టి కొండబాబు, సన్నిబాబు, కురచా నారాయణమూర్తి, నర్సింహమూర్తి, కొల్లి శ్రీను, గెంజి బాలాజీ, సలాది గంగోషు, కొవిలాపల్లి పైడిబాబు, బాయిశెట్టి వెంకటరమణ, శివ, పాటూరి రమణ పాల్గొన్నారు.

మాకవరపాలెం: మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం తామరంలో ఎంపీపీ రుత్తల లక్ష్మి, తూర్పుకాపు సంఘ అధ్యక్షుడు గొంతిన హరిబాబు, తామరం సర్పంచ్ చెల్లారత్నం దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతికి జగన్ ఎంతో కృషి చేశారన్నారు.

బుచ్చెయ్యపేట : జగన్ పాలనలోనే రాష్ట్రానికి ఎంతో మేలు జరిగిందని విశాఖ ఉమ్మడి జిల్లాల జెడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు దొండా రాంబాబు తెలిపారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వడ్డాదిలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు. మండల పార్టీ అధ్యక్షుడు కె. అచ్చింనాయుడు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు, వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు ఎల్లపు విజయ్‌కుమార్, గోపిశెట్టి శ్రీను, కోరుకొండ రమణ, గుమ్మిడి ప్రసాద్, యెనుముల వాసు, సయ్యపురెడ్డి కొండబాబు,శంకర్రావు, గుద్దేటి శ్రీను, వరహాలు, ప్రసాద్, టైలర్ శ్రీను, కేబుల్ కిషోర్ పాల్గొన్నారు.

గొలుగొండ: మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం ఏఎల్‌పురం గ్రామంలో నర్సీపట్నం వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి 50 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ పేదల కోసం నిరంతం పాటు పడి వారి అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. మరళా జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు చింతల బుల్లిప్రసాద్, మామిడి కృష్ణ, చిటికెల ప్రకాష్, వైఎస్సార్‌సీపీ నాయకులు పెదపూడి శివ, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

దేవరాపల్లి: దేవరాపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు వరదపురెడ్డి లలితానాయుడు నివాసంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బాబురావు, సీనియర్ నాయకుడు డా.వి.సింహాచలంనాయుడు కేక్‌ను కట్ చేసి పంచారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ గంగా భవానీ, యువజన అధ్యక్షుడు కర్రి సూరినాయుడు, రొంగలి నారాయణమ్మ, కెవి.రమణ, సర్పంచ్‌లు చింతల సత్య వెంకటరమణ, దాడి జగన్, గూడెపు రాము, రొంగలి వెంకటరావు, దాసరి సంతోష్‌కుమార్, టోకురి రామకృష్ణ, రెడ్డి సూర్యనారాయణ, గంధం రామకృష్ణ, చల్లా నాయుడు, వంటాకు శ్రీను, కాటిపాం పెదనాయుడు, ఎంపీటీసీలు బండి గౌరమ్మ, రమాదేవి, వేచలపు వాణి, దాసరి గోపి, ప్రసాదరావు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

కె.కోటపాడు : మండలంలో చౌడువాడ గ్రామంలో మాజీ జగన్ జన్మదినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు. మాడుగుల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఈర్లె అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ హాజరయ్యారు. కేక్‌ను కట్ చేసిన అనురాధ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందించారు. చౌడువాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పాలు, పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. అనురాధ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మాజీ సీఎం జగన్ పాలనలో వివక్ష లేకుండా సుపరిపాలన, సంక్షేమం అందిందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, జేసీఎస్ కన్వీనర్, ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్, మండల వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు గొర్రుపోటు వెంకటరావు, సర్పంచ్‌లు బండారు దేముళ్ళు, ముత్యాలనాయుడు, ఎంపీటీసీలు లెక్కల గౌతమి, శంకరరావు, పల్లా కన్నమ్మ, నెక్కల గోపి, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు ఆకుల సాయిప్రసాద్, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ మాజీ డైరెక్టర్ రాజి శ్రీనివాసరావు, రొంగలి శివ, పెంటకోట సీతారాం, భర్ల రావాలయ్య, పాల సంఘం మాజీ అధ్యక్షుడు కోమార ఎర్రునాయుడు, వార్డు మెంబర్లు సురేష్, గోవిందరావు, రామునాయుడు పాల్గొన్నారు.

రోలుగుంట : మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు పోతల లక్ష్మి రమణమ్మ కొవ్వూరులో కేక్ కట్ చేసి పంచారు. మండల పార్టీ అధ్యక్షుడు రామం, యువజనశాఖ అధ్యక్షుడు దోసపత్ని రాజు, పార్టీ సీనియర్ నాయకులు రమణ, పోతల శ్రీను, సర్పంచ్‌లు అప్పలనాయుడు, వెంకటరమణ, బాబులు, నాయకులు ఉలబాల రాము, సత్యంనాయుడు పాల్గొన్నారు.

నాతవరం : మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం వాడ వాడలా ఘనంగా నిర్వహించారు, మండల కేంద్రంలో జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్స, సర్పంచ్ గోలగాని రాణి, ఉప సర్పంచ్ అప్పలరాజు, జిల్లా కమిటీ సభ్యులు పైల పోతురాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. పి.కె.గూడెంలో మండల పార్టీ అధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు, సరుగుడులో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, గన్నవరంలో వైస్ ఎంపీపీ పైల సునీల్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.



చౌడువాడ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేస్తున్న అనురాధ, జగన్‌మోహన్




రక్తదానం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు




తామరంలో దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ




బుచ్చెయ్యపేట మండలం వడ్డాదిలో..




దేవరాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ



బుచ్చెయ్యపేట ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



గొలుగొండలో జగన్ పుట్టిన రోజు వేడుకలు



గొలుగొండ : పేదలకు దుప్పట్లు పంపిణీ



రోలుగుంట : కొవ్వూరులో జగన్ జన్మదిన వేడుకలు



నాతవరం : కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ అప్పలనర్స, సర్పంచ్ రాణి, ఉప సర్పంచ్ అప్పలరాజు




మల్లంపాలెంలో జగన్ జన్మదిన కేక్‌ను కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు గోవిందరావు



కింతాడలో జగన్ జన్మదిన వేడుకల్లో సర్పంచ్ ముత్యాలనాయుడు తదితరులు

మెలకువలు తెలుసుకుంటే గణితం ఎంతో సులభం

కె.కోటపాడు : గణితంలో రాణిస్తే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని అయ్యన్న విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎస్.కె.ఖాసిమ్, నూర్జహాన్ అన్నారు. అయ్యన్న ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో ఈ నెల 22న శ్రీనివాస రామానుజమ్ జయంతిని పురస్కరించుకొని ముందస్తుగా గణిత దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గణిత శాస్త్ర పితామహుడు అయిన శ్రీనివాస రామానుజమ్ గురించి విద్యార్థులకు కాసిమ్, నూర్జహాన్ వివరించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ సుమతి, అధ్యాపకులు పాల్గొన్నారు.




రామానుజన్ చిత్రపటానికి పూలమాలను వేసి, ఔన్నత్యాన్ని విద్యార్థులకు వివరిస్తున్న నూర్జహాన్

మాడుగుల : గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకుని నేటి విద్యార్థులు దేశానికి సంపదగా ఎదగాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శాస్త్రి అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన గణిత దినోత్సవ ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. నిత్య జీవితంలో గణిత శాస్త్రం ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ జయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ పీవో రామ్‌కుమార్, ఉపన్యాసకులు పాల్గొన్నారు.

జలాశయాల చైర్మన్లు వీరే..



రైవాడ చైర్మన్, వైస్ చైర్మన్లకు ధ్రువపత్రాలను అందజేస్తున్న ఎన్నికల అధికారి



ఆర్‌డీఓ రమణ నుంచి నియామక పత్రాలు అందుకుంటున్న కోనాం చైర్మన్, వైస్ చైర్మన్‌లు

దేవరాపల్లి : రైవాడ జలాశయం ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌గా ఎం.అలమండకు చెందిన పోతల పాత్రునాయుడు ఎన్నికయ్యారు. ఇరిగేషన్ కార్యాలయంలో శనివారం ఎన్నిక జరిగింది. ప్రాజెక్టు పరిధిలో 10 మంది డైరెక్టర్లు ఉండగా, ఒక డైరెక్టర్ పదవికి ఎన్నిక నిలిచిపోగా, తాజా జరిగిన చైర్మన్ ఎన్నికకు మరో డైరెక్టర్ హాజరు కాలేదు. దీంతో 8 మంది డైరెక్టర్లు చైర్మన్‌గా పాత్రునాయుడును, వైస్ చైర్మన్‌గా ఎ. కోడూరుకు చెందిన బొడ్డు ఉమాదేవిని ఎన్నుకున్నారు. వీరికి ఎన్నికల అధికారి ఎం.శ్రీనివాసరావు, డీఈఈ జి. సత్యంనాయుడు ధ్రువపత్రాలను అందజేశారు.

కోనాం చైర్మన్‌గా పోతల చిన్నంనాయుడు

చీడికాడ : మండలంలోని కోనాం జలాశయం నూతన చైర్మన్‌గా చీడికాడకు చెందిన పోతల చిన్నంనాయుడు, వైస్‌చైర్మన్‌గా తునివలసకు చెందిన కొట్యాడ చిన్నంనాయుడు ఎన్నికయ్యారు. స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో శనివారం నర్సీపట్నం ఆర్‌డీఓ(ఎన్నికల అధికారి)వి.వి.రమణ ఎన్నిక పత్రాలను అందించారు. వారిని రెడ్డి సన్యాసినాయుడు, ముసలినాయుడు, తాతారావు, కళావతి అభినందించారు.



పెద్దేరు నూతన అధ్యక్షుడు జగ్గారావు, ఉపాధ్యక్షుడు గోవిందరావును అభినందిస్తున్న నాయకులు

పెద్దేరు చైర్మన్‌గా అద్దిపల్లి జగ్గారావు

మాడుగుల రూరల్ : పెద్దేరు జలాశయం ప్రాజెక్టు చైర్మన్‌గా అద్దిపల్లి జగ్గారావు, ఉపాధ్యక్షుడిగా ఆర్లె గోవిందరావును నీటి సంఘాల అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం అనకాపల్లి ఆర్డీఓ షేక్ ఆయుషా, ఇరిగేషన్ డీఈఈ చిన్నంనాయుడు, ఏఈ భార్గవ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. నీటి సంఘాల అధ్యక్షులు నేమాని మహలక్ష్మినాయుడు, భీమునాయుడు, పెచ్చెట్టి శ్రీనివాసరావు, సోమిరెడ్డి వెంకటరమణ, పల్లా శ్రీనివాసరావు, తాళ్లపురెడ్డి రామన్నదొర, కోట్నివెంకట్రావు, వీర్ల నాయుడుబాబు మద్దతునిచ్చారు.